*"నా రక్తంలో ప్రవహించేది పరువు, ప్రతిష్ఠ, వంశగౌరవం. అవి మంటగలిపిన కొడుకును నేను కొడుకుగా స్వీకరించను."*

# పందెం కోడి

## ఉపద్రష్ట సాయి


మధ్యాహ్నం భోజనానికి వచ్చిన బసవరాజుగారు సరాసరి కోడిగూళ్ళకేసి నడిచారు. అది ఆయన అలవాటు. వాటితో కాసేపు ఆడుకున్న తర్వాతగానీ భోంచేయరు. అందులో బుజ్జి అంటే ఆయనకు వల్లమాలిన అభిమానం. బుజ్జి తెల్లగా ఉన్న బంతిలా వుంటుంది. లేత తోటకూర కాడల్లాంటి కాళ్ళు, నల్లని కళ్ళు, ఊదారంగు ముక్కుతో బుజ్జి బుల్లిగెంతులు గెంతుతూ వుంటే బసవరాజు గంటల తరబడి చూస్తూ వుండిపోయేవారు.

"వడ్డించాను" కేకేసింది బంగారు, బసవరాజు భార్య.

"వస్తున్నా" అంటూ బుజ్జిని తనతోటే వంటింట్లోకి తెచ్చుకున్నారు.

"బాగుంది వరస! మీ ఆటకి ఓ వేళాపాళా లేదూ" నసిగింది బంగారు.

"వేళాపాళావుంటే అది ఉద్యోగం అవుతుందే—ఆట కాదు" "బుజ్జీనీకు తెలీదా" అంటూ భోజనం ప్రారంభించారు. కాసేపు మెతుకులు కెలికి మెల్లగా తోటలోకొచ్చింది బుజ్జి.



"నిన్న సాయంత్రం రంగరాజును రమ్మన్నానండి. రేపు వస్తానన్నాడు. అయినా ఇప్పుడు ఆయన్తో ఏం పనీ?"

"బుజ్జికి ఏవో విటమిన్లు రాస్తానన్నాడు."

"నయం - మీకేమో అనుకున్నాను."

"ఆయన పశువుల డాక్టరే! నాకేం రాస్తాడు." అంటూ తోటకేసి చూస్తున్న ఆయనకు బుజ్జి కనిపించలేదు.

* * *

"ఏడుకొండల వాలకం ఏంబాగులేదండీ" అంది బంగారు.

"ఏం! వెధవ తప్పుడు పనులు చేస్తున్నాడా?"

"వేళకాని వేళలో ఇంటికి రావడం, అర్థంలేని తిరుగుళ్ళు తిరగడం. మొన్న సిగరెట్లు కాలుస్తుంటే ఎవరో చూశార్ట."


"సిగరెట్లు కాలిస్తే తప్పులేదు. నేను చుట్టలు కాలుస్తున్నాగా. అంతకన్నా కాని పనిచేస్తే చెప్పు."

"ద్రాక్షతోటల్లో ఇద్దరిని కొట్టాడు—పొగాకు తోటలో దెబ్బలాడాడు."

"అవి లేబర్ ప్రాబ్లమ్స్. అంతకన్నా పెద్దవి చెప్పు"— బసవరాజు.

"ఇలా మీరు ప్రతిదానికీ వాడిని వెనుక వేసుకువస్తే వాడే మారతాడు?"

"ఏమీ కాదు. మీ ఆడవాళ్ళకి ప్రతీదీ సమస్యే. సిగరెట్లు కాలిస్తే సమస్య. పనివాడితో దెబ్బలాడితే సమస్య. వాడు జీవితంలో పతనమయ్యే పనులు చేస్తే చెప్పు. సరిదిద్దుతా. మారుతున్న కాలంలో మనుషులతోబాటు వాళ్ళ అలవాట్లు కూడా మారుతున్నాయి. ప్రతిదానికీ మనం అడ్డుపడితే పిల్లలు యెదురు తిరుగుతారు. వెళ్ళిపోతారు. బంగారూ, వాటి బాగోగులు నాకు తెలుసుగా. వరీ అవకు" అంటూ బంగారును బుజ్జ




గిస్తున్నారు బసవరాజు. వాళ్ళిద్దరి ప్రక్కనే ఆడుకుంటూంది బుజ్జి.

* * *

"నిన్న రమ్మన్నారు—వచ్చేశాను. ఏ కోడికి ఏం చెయ్యాలో చెప్పండి. ఎంకన్న బాబుగారి మేకకు మాలీస్‌చేసి వస్తున్నాను." అంటూ దిగారు రంగరాజుగారు.

"నా బుజ్జిగాడికి విటమిన్ ఇంజక్షన్ ఇస్తానన్నావు కదా — అదేదో ఇచ్చేసెయ్"

"మీ పిచ్చిగానీ ఇప్పుడేం అవసరం సార్—ఇంకా రెక్కలు కూడా రాలేదు. ఇంతలోనే విటమిన్లు. టానిక్కులు కూడానా."

"అవునయ్యా పిల్లలు పుడితే మూడో నెలలో పోలియో డ్రాప్స్ త్రిపుల్ టీకా మందులు ఇస్తున్నాం కదా, నా బుజ్జి కూడా....!"

"అలాగే! అలాగే!" మధ్యలో అడ్డు తగుల్తూ అన్నారు రంగరాజు

"నిజానికి నీకు తెలీందేముంది రంగ రాజూ-ఈ కోడిపిల్లను నేను ప్రేమగా పెంచుకుంటున్నానంటే, దీని తాత ముత్తాతలు నా వంశ గౌరవం కాపాడారయ్యా—" బసవ రాజు అంటే చుట్టుప్రక్కల ఏడు వూళ్ళలో బలాదూరైన పేరుంది."వ్యాపారంలో, పంటలలో, ఔదార్యంలో, అన్నిటికీమించి కోడి పందేల్లో గెలుపు నాకు రావడం నీకు తెలీదా! బుజ్జి ఏడుతరాలుగా నా పరువు కాపాడుతున్న వంశంలోంచి వచ్చింది. ఈ బుజ్జి రక్తంలో విశ్వాసం వుంది. ధైర్యంవుంది. బుజ్జిని బయటకుతీసి మెత్తటి వీపు నిమురుతూ విటమిన్ ఇంజక్షన్ పొడిచారు రంగ రాజుగారు. బాధతో విల విల లాడుతున్న బుజ్జిని చూసి కంట తడిబెట్టుకున్నారు బసవ రాజుగారు. ఆ కన్నీళ్ళ వెనుక తన స్వార్థం గుర్తుకు వచ్చింది. డాక్టర్‌గారు వెళ్ళి పోయారు.

* * *

"ఏమండీ! ఏడుకొండల వాలకం మితిమీరి పోతూందండీ."

"మళ్ళ ప్రారంభించావా! ఇంతకీ వాడు నీకు కొడుకా లేక శత్రువా" బసవరాజుగారు.

"శత్రువైతేనే బాగుండేదేమో"— బంగారు.

"ఏమిటి బంగారూ అట్లా మాట్లాడుతున్నావు, ఏమయింది?"

"మన రెడ్డి కూతురు అలిమేలుతో ఏడుకొండలు గుడి దగ్గర సరసాలాడుతున్నాడని కరణంగారు చెప్పారు...." ఇంకా మాట పూర్తయ్యేలోగా చిరుతపులిలా లేచాడు బసవ రాజు.

"ఎక్కడే. ఎక్కడున్నాడు వాడు— నరికేస్తాను." అంటూ.

"ఆగండి ఆగండి. మీకు అభిమానం, ఆవేశం రెండూ యెక్కువే. కానీ అది తప్పు. రెండూ తగుపాళ్ళలో వుండాలి. వాడిని నరకాల్సిన పని వాడేమీ చెయ్యలేదు. వాడి క్కావలసింది పెళ్ళి. వాడితో మాట్లాడి పిల్లను చూసి వ్యవహారం తేల్చాలికానీ...." చెబుతూంది బంగారు.

"సరే! సరే! అయినా నా కొడుకు రెడ్డి కూతుర్ని చేసుకుంటానన్నా రెడ్డి వొప్పుకోవద్దూ. ఆ మాటకొస్తే నా చెల్లెలు కూతురుందిగా రమణమ్మ...."

"రమణమ్మో! రంగమ్మో! తొందరగా తేల్చండి" విషయం చెప్పింది బంగారు.

"నేను తేల్చడం కన్నా, ఈ మాట వాడొస్తే వాడితో మాట్లాడి అసలు వాడి ఉద్దేశ్యం కనుక్కో. తర్వాత నేను మాట్లాడతాను" అన్నారు బసవ రాజుగారు.

* * *

బుజ్జి మెల్లగా పెరిగి, రంగు రంగుల ఈకలతో అందమైన కోడి పుంజైంది. బసవరాజుగారు అలవాటు ప్రకారం ఆ పుంజుతో ఆడుకునేవారు. ఒక్కొక్కప్పుడు ఆటలో దాని ముక్కు ఆయన శరీరంలో గుచ్చుకునేది. గోళ్ళతో రక్కేది. బుజ్జి చేసిన చిలిపి పనులకు కోపం తెచ్చుకునేవారు కారు బసవరాజు. అదో రకమైన అనుభూతి. ఏడుకొండలు దోగాడుతున్నపుడు తన గుండెలమీద తంతే నొప్పికి బదులు అదో రకమైన ఆనందం కలిగేది. అందుకే బుజ్జి తనను పొడిచినపుడు కూడా బాధపడేవారుకారు బసవరాజు. కానీ బంగారుకు ఈ అనుభూతులు తెలీవు. ఒక రోజు సాయంత్రం ప్రక్క ఊరికి పనిమీద పోయి రాత్రి ఆలస్యంగా వచ్చిన తనకు బుజ్జి కనిపించలేదు. గుండె ఆగినంతపని చేసింది. బంగారు మీద కేకలువేశాడు. నౌఖర్లను తిట్టాడు. భోంచేయలేదు. రాత్రంతా తన ఇంటి చుట్టూ వెతికారు. కానీ బుజ్జికనిపించలేదు. మర్నాడు ఉదయం పంపుసెట్టు గదిలో మోటరు వేయడానికి వెళ్ళిన నౌఖరు ఒక మూల ముడుచుకు కూర్చున్న బుజ్జిని చూసి బసవరాజుకు చెప్పాడు. మొదట్లో కోపం వచ్చినా బసవ రాజు నౌఖర్లను మందలించాడు. తన బుజ్జిని మెత్తగా నిడుతూ పొత్తిళ్ళలో బంధించి గూట్లో పెట్టాడు.

* * *

"నిన్న రాత్రి పంగతోట దగ్గర నారింజ కాయల చెట్లు ఎవరో కొడుతున్నారంటే వెళ్ళిన ఏడుకొండలు ఇంకా రాలేదండి" చెప్పింది బంగారు.

"అవి మనచెట్లు కావు— వాడెందుకు వెళ్ళాడు?" అడిగారు బసవరాజు.

"ఆ ముక్కే నేనడుగుతున్నాను- ఎక్కడున్నాడో ఏమో?"

"ఎక్కడుంటే ఏం! మునసబు కొడుకూ వీడూ కలిసి ఎక్కడో తిరుగుతూవుంటారు- దొంగవెధవలు."

"తిరిగితే ఫర్వాలేదు! చెడు తిరుగుళ్ళు తిరిగితేనే."

"మనతో చెప్పి చెడు తిరుగుళ్ళు తిరుగుతారా! మనం వద్దంటే మానుతారా— కాకపోతే ఓ పన్చెయ్యి. వాడొస్తే 'ఎక్కడికి వెళ్ళావురా?' అని అడక్కు-'అన్నం వడ్డించాను రారా కొండలూ' అను. వాడు లేసట్టేపుండు.

పిల్లలమీద మమకారం చంపుకోవడం నేర్చుకో బంగారూ— యెంతకెంత పెంచుకుంటే అంతబాధ పడాల్సి వస్తుంది."

"అయితే మన కొండలు...." అడిగింది బంగారు.

"ఇలా ఎందరో కొండలున్నారు- వాడు మంచివాడు కాడని ఎందుకు అనుకోవాలి. ఒక రాత్రి కనబడకపోయినా ఒక అమ్మాయితో పొలం కట్టమీద మాట్లాడినా తప్పు అని అంటే వప్పుకోను. ఆ చర్యకు అవసరం ఒక చిన్న మందలింపు."

"అవునవును- నేను వాడి గురించి అంటే తోక తొక్కిన త్రాచులా లేచారు. ఆనాడు- ఈవేళ మీరు వెనుక వేసుకు వస్తున్నారు."

"వెనకవేసుకు రావడంకాదు బంగారూ— సూటిగా మాట్లాడుతున్నాను. ఒకటి మాత్రం ఖాయం. ఈసారి గట్టిగా మందలిస్తాను. అసలు వాడి పెళ్ళి విషయం ఏం చేశావు. మాట్లాడావా?"

"ఊఁ.... సరిగ్గా మాట్లాడలేదు వాడు. రెడ్డి కూతురు తనను ప్రేమిస్తూందట. చేసుకుంటే...." బంగారు చెప్పేలోగా "ఆ అమ్మాయినే చేసుకుంటాడట ఇది మామూలే.... నేను మాట్లాడుతాలే."

"నామతి మరుపు మండ. ఏమండీ. అద్దంలో చూసుకోండి మీ మొహం ఒకసారి!"అంది బంగారు.

"ఏం! బాగులేనా!" అడిగారు బసవరాజుగారు.

"చాల్చాల్లెండి....జుత్తునెరిసినా చిలిపి కబుర్లు పోలేదు."

"చింత చచ్చినా పులుపు చావదే బంగారూ— "అయినా అద్దం పట్రా చూద్దాం" బంగారు అద్దం తెచ్చి బసవరాజుకిచ్చింది. అద్దం చూస్తున్న బసవరాజుకు యెప్పుడూ రెండువైపులా పైకే వుండే మీసం ఒకవైపు కిందికి దిగి వుండడం కనిపించింది. అప్పుడే ఏడుకొండలు లోపలికి రావడం అద్దంలో కనిపించింది. బసవరాజుగారు మొహం తిప్పుకుని స్నానానికి వెళ్ళిపోయారు.

* * *

"మరి బయల్దేర్దామా నర్సయ్యా" "వళ్ళెం పట్రావే బంగారూ" కేకేశారు బసవరాజు. బంగారు హారతివళ్ళెంతో బండికెదురువచ్చింది- భర్తకు హారతి తీసింది. విజయం వరించాలని వెయ్యి దేవుళ్ళకు మొక్కింది. చుట్టుప్రక్కలవాళ్ళందరూ పొగయ్యారు. అందరూ బసవరాజుదే విజయం అన్నారు. బనాపురం అప్పారావు పోతాడన్నారు. ఆశీర్వచనాల మధ్య బండి కదిలింది. బసవరాజు ప్రక్కనే బుట్టలో పందెం కోడి బుజ్జి వుంది. బసవరాజులో ఒక రకం బాధ మొదలైంది. బుజ్జి తనకేసి చూస్తుంటే తన గుండె పిండేసినట్టయింది. అయినా బుజ్జి తనమీద చూపించిన అనురాగం మాత్రం ఏమాత్రం తగ్గలేదు. ఎప్పటిలా తన మీద వాలింది — ఆ ముక్కుతో తన చేతిమీద గీచింది—కొంచెం రక్తం బయటపడి కందు వాతడింది. "ఫర్వాలేదు పౌరుషంగా వుంది" అనుకున్నారు. ఇలా వాళ్ళు మౌనంగా తమ మూగ భావాలను వ్యక్తం చేసుకుంటున్న సమయంలో బండి లెవెల్ క్రాసింగ్ దగ్గర ఆగింది. బసవరాజు, రంగరాజు మిత్రులు బండి దిగారు. ఆ రైలు వెళ్ళిం తర్వాతగానీ బండి కదలదు. వాళ్లు పిచ్చాపాటీ మాట్లాడుతూండగా "బాబూ! బుజ్జి- బుజ్జి!" అని నర్సయ్య కేక వేశాడు.

ఇంతలో బుజ్జి బండిలోంచి ఎగిరి బయటికి వచ్చింది. లెవెల్ క్రాసింగ్ దాటి పట్టాలమీదకు వచ్చింది. కనుచూపు మేరలో రైలు కనిపించింది. సరిగ్గా పట్టాల మధ్య బుజ్జి వుంది. బసవరావు పిచ్చిగా అరుస్తూ పట్టాల మీదికి పరుగెట్టారు. బుజ్జి పట్టాల మీది నుంచి మరోసారి ఎగిరింది మరికొద్ది నిముషాల్లో రైలు రావడం. వెళ్ళిపోవడం జరిగింది. తల పట్టుకుని "బుజ్జీ" అని కేక వేశాడు. బసవరాజుగారు. ఆ కేకకు జవాబుగా "కొక్కొరకో" అని యెదురుగుండా చెట్టు మీదినుంచి కేక వినిపించింది. తలెత్తి చూసిన బసవరాజుకు కోడి కనిపించింది. పట్టుకోడానికి పరుగెట్టారు. బుజ్జి మరోసారి యెగిరింది.రైల్వే స్టేషన్లోకి వచ్చింది. అందరూ ఆ కోడిని. కోడికోసం పరుగెడుతున్న బసవరాజు బృందాన్ని చూసి ఆశ్చర్యపోయారు. ఎట్లాగైతేనేం బుజ్జిని పట్టుకున్నారు. ఇంతఅల్లరి చేసిన బుజ్జిమీద కోపం వచ్చింది. ఆయాసం వేసింది. కానీ ఏం చెప్పలేదు. అవతలవైపు కాచుకూర్చునన్నా బండికేసి నడిచారు. బండి కదిలింది.

* * *

"అయితే అలివేలునే చేసుకుంటావు— అంతేనా" అడిగింది బంగారు.

"నువ్వలా ఖచ్చితంగా నిలదీసినట్టు అడక్కు—అదంతే"అన్నాడు ఏడుకొండలు.

"అవును అనడం ఎలా?" అంటే ఏం

"నీ పంతం నీదేనా?"

"అవును- అలివేలునే చేసుకుంటాను."

"రెడ్డికి మీ నాన్నకి పడదని తెలుసా నీకు"— బంగారు.

"తెలుసు."

"ఒకప్పుడు మీ తాతయ్యను కోర్టు కెక్కించింది ఆ రెడ్డే తెలుసా?"

"తెలుసు."

"మన వంశగౌరవం మంటకలిపింది ఆ రెడ్డే తెలుసా."

"తెలుసు."


"గంగిరెద్దులా ఊఁ కొట్టడం తెలిసిన నీకు నువ్వు చేస్తున్న పని తప్పని తెలీదా?"

"తెలీదు."

"ఏం! ఎందుకూ?"

"అన్ని తప్పులు చేసింది — రెడ్డిగానీ — అలివేలు కాదుగా."

"ఔను! తలవంచుకుని నలుగురి మధ్య నడిచింది మీ తాతే కానీ నువ్వు కాపుగా— కానీ నీలో వున్నది మీ తాత రక్తం అని




రాఘ్వాల్®
(చర్మవ్యాధులకు)
తామర, గజ్జి, దురదలు, తొడలయందు ఒరుపులు, అరికాళ్ళ. అరిచేతులు, ఒరుపులు పాదాలపగుళ్లు మాన్పును

సీతాంజన్®
(పెయిన్ బామ్)
రొంప, జలుబు, తలనొప్పి, కీళ్లనొప్పులు, వాతనొప్పులు, బెణుకునొప్పులను తగ్గించును

అన్నిచోట్లయందు లభించును
తయారు:- శ్రీరామ ఆయుర్వేద నిలయం (Regd)
కత్తిపూడి-533455, తూ. గో. జిల్లా (ఆం.ప్ర)
స్టాకిస్టు
సౌత్ ఇండియన్ ఫార్మా డిస్ట్రిబ్యూటర్స్. పార్కు రోడ్డు. విజయవాడ-1

ఋణం
వ్యాపారాభివృద్ధి కోసం ఆకర్షణీయమైన షరతులమీద ధనవం. వ్యాపారం. షాపులు. భూములు. కిమేటిష్టు. షిపు పెక్ కంపెనీలు. పరిశ్రమలు వగైరాలపై రు. 20,000 లకు లక్ష వరకు ఋణం లభించును.
వ్రాయండి లేదా సంప్రదించండి. ఫోన్ : 396126
SUPREME CORPORATION (BANKERS)
F-18, "EVEREST" 7th Floor, Near Famous cine laboratory, Tardeo Road, BOMBAY-400 034.
ఉత్తర ప్రత్యుత్తరాలు ఇంగ్లీషులో.

Surya
'సూర్య'
అత్యంత ఉన్నతమైన స్వచ్ఛమైన తెల్లని కుచ్చులుగల టూత్ బ్రష్.

సూర్య బ్రష్ యిండస్ట్రీస్
పాడి మద్రాసు-600 050.


తెలుసుకో."

"అయితే నేను అలివేలు చేసుకోవడం." ఏడుకొండలు. "ముమ్మాటికీ ఇష్టంలేదు" బంగారు.

"నేను అలివేలును మరచిపోలేను— ఈ విషయం గురించి మరి మాట్లాడొద్దు" విస విసా వెళ్ళిపోయాడు కొండలు.

* * *

మాంచి ఊపులో జరుగుతూంది కోళ్ళ పందెం. అప్పారావు తాలూకు వాళ్ళు హుషారుగా వున్నారు. ఏడేళ్ళబట్టీ బసవ రాజుకు పోటీగా అప్పారావుగారి కోడి రావడం— ఓడిపోవడం జరుగుతూనే వుంది. ఈ ఏడు చాలా జాగ్రత్తగా పుంజును పందానికి తయారుచేశాడు. బసవరాజు గెలవడం కల్ల అని అందరూ నిర్ణయించారు. ఒక విధంగా ఆ నిర్ణయం నిజమేననిపించింది. కళ్ళు తిరుగుతున్నాయి బుజ్జి.... ఒకటే. బుజ్జి చచ్చిపోయినా. ఓడిపోయినా తను బ్రతకలేడు. బుజ్జిమీద తనకం అభిమానం వుంది— కానీ ప్రస్తుతం బుజ్జి చావులో తన పరపతి దాగుంది. ఎదురుగా రెండు పుంజులూ భీకరంగా దెబ్బలాడుతున్నాయి. జనం ఈలలు వేస్తున్నారు. తల దాచుకున్న బసవరాజుగారికి వొక్కసారి హాహా కారాలు వినిపించాయి. అయిపోయింది అనుకున్నారు. మరుక్షణం "బసవ రాజుగారికి జై" అని కేకలు వినిపించాయి. ఆశ్చర్యంతో తలెత్తారు. ఎదురుకుండా అప్పారావుకోడి చచ్చిపడుంది. బుజ్జి కొన వూపిరితో వుంది.

బసవరాజుగారికి పూలదండలు వేశారు. బసవరాజుకు కనిపిస్తున్నదల్లా దీనంగా చూస్తున్న బుజ్జి. తన వంశం. తన మర్యాద తన గౌరవం. తన పరపతి — వీటన్నిటినీ తనలో ఇముడ్చుకొని పోటుపోటుకీ తన శరీరాన్ని పణంగా ఒడ్డి కాపాడింది బుజ్జి.

"బుజ్జీ!" అంటూ తన పొత్తిళ్ళలో చేర్చుకున్నారు. డాక్టరు రంగరాజు తెచ్చిన మందులు బుజ్జి వంటికి తగిలిన గాయాలకు రాశారు. మెత్తని పరుపులతో కప్పి బండిలో బుజ్జిని ఎక్కించారు. హర్షధ్వానాల మధ్య ఊరంతా తిరిగింది బుజ్జి. బండి ఇంటి దగ్గరకువచ్చి ఆగింది.

హారతి పళ్ళెంతో ఎదురొచ్చింది బంగారు.

"బంగారూ! మన బుజ్జి గెలిచింది— నా వంశగౌరవం కాపాడింది" అంటూ వసారా లోకి వచ్చి పొత్తిళ్ళలో వున్న బుజ్జిని భార్యకు అందించాడు. బుజ్జి మెడ వాలిపోయింది. అయోమయంగా చూస్తున్న బసవరాజుకి బుజ్జి చచ్చిపోయిందని అప్పుడు

కానీ తెలియలేము. నిశ్చేష్టంగా నిలబడిన బసవరాజుగారితో.

"దీన్నేం చేయడం" అని అడిగింది బంగారు.

"ఎదురుకుండా కనిపిస్తున్న ఏడుకొండల ప్రక్కనే దీన్ని కూడా గడ్డికుక్కి పెడదాం" అన్నారు బసవరాజుగారు గద్గద స్వరంతో.

ఆ రాత్రి ఆయన నిద్దరోలేదు.

బుజ్జిగురించి ఊహిస్తూ పడుక్కున్నారు బసవరాజుగారు.

*   *   *

మర్నాడు ఉదయం ఊళ్ళో మెల్లగా కలవరం లేచింది. పెద్దవాళ్ళందరూ వచ్చారు. అర్థంకాని బసవరాజు వాళ్ళకేసి చూశారు. కరణం మెల్లగా చెప్పాడు.


"ఏడుకొండలు అలివేలుతో ఊరువిడిచి పోయాడ"ని బసవరాజు చలించలేదు. "పోనీయండి— వాడిదారి వాడిది. మనం ఏం చేస్తాం" అన్నారు.

"అంటే?" అడిగాడాయన.

"నా రక్తంలో ప్రవహించేది పరువు. ప్రతిష్ఠ. వంశగౌరవం. అవి మంటకలిపిన కొడుకును నేను కొడుకుగా స్వీకరించను. కుళ్ళిపోయిన చేతిని తీసేసినట్లు తీసేస్తాను. నిన్న వెళ్ళిపోయిన కొడుకు నా వుద్దేశ్యంలో చచ్చిపోయాడు. కనుక ఈ సమస్యకు పరిష్కారం యిదే" అన్నారు బసవరాజు.

ఎవ్వరూ మాట్లాడలేదు — మాట్లాడడానికి కూడా ఏంలేము- అందరూ వెళ్ళిపోయారు.

బసవరాజు ఎదురుకుండా బంగారు వుంది— సాయంత్రానికి చచ్చిపోయిన కోడిని గడ్డితో రూపం చేసి తీసుకువచ్చారు- ఎదురుగుండా షోకేసులో ఏడుకొండల ఫొటో తీసేసి ఆ స్థానాన్నే బుజ్జి బొమ్మను వుంచారు బసవరాజుగారు. ●




# కథలు_నవలలు

## పోటీ.. పోటీ.. పోటీ

'విజయ' యీ పోటీ నిర్వహిస్తోంది.

నిబంధనలు: అన్ని పోటీలలో వుండే నిబంధనలే.

బహుమతులు:

| | కథ | నవల |
|---|---|---|
| 1. | 1000 | 3000 |
| 2. | 750 | 2000 |
| 3. | 500 | 1500 |

నిడివి: కథ (మీ యిష్టం)

నవల ('విజయ'లో 80 పేజీలు వచ్చేలా)

**గడువు: 31-10-1982**

ఫలితాలు: ఫిబ్రవరి'83 సంచికలో ప్రకటించబడుతాయి. (జనవరి 1న రిలీజయ్యే పత్రిక)

కథలు పంపవలసిన ఎడ్రస్: విజయ(పోటీ) 80, ధనలక్ష్మి కాలనీ, మద్రాసు-600 026.